:: "శ్రీమద్రామాయణం – **బాలకాండ** – సకలసంపత్ప్రదం"

**శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (29.10.2021)**

**గానం : పద్మశ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం**

**01.** పల్లవి : దేవుడు గలవారికి దిగులు చింతయు లేదు ।
శ్రీవిభుడే అన్నిట రక్షించు గనక ॥ ॥ దేవుడు ॥

**02.** చరణం : యేలికగల బంటుకు యే విచారము లేదు ।
వోలి మగడుగల ఆలికి వొప్పమి లేదు ।
పోళిమి తండ్రిగల పుత్రుని కంగద లేదు ।
మేలుగా పండిన భూమికి గరవులేదు ॥ ॥ దేవుడు ॥

**03.** చరణం : బలముగల రాజుకు భయమేమియు లేదు ।
కలిమి గలవానికి అక్కర లేదు ।
ఇలను ఆచారవంతుని కేపాపమును లేదు ।
తలపు పుణ్యముగల అతనికి చేటు లేదు ॥ ॥ దేవుడు ॥

**04.** చరణం : గురువు గలవానికి కొఱత యేమియు లేదు ।
పరము గలవానికి భ్రాంతులు లేవు ।
ఇరవై శ్రీ వేంకటేశు డిన్నిటా మాకు గలడు ।
అరయ దాసులము మా కడ్డాకే లేదు ॥ ॥ దేవుడు ॥

\- - -